

5 లో

## ఫార్మసి ఆఫీసర్లకు ఓరియంటేషన్ కమ్ ట్రైనింగ్ కార్యక్రమం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం
మంగళవారం | 13 | మే. 2025 | పేజీలు 5


# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూ భారతి చట్టం సమస్యల పరిష్కారంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు నారాయణపేట, ములుగు, కామారెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, మనం ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే దానికి గల కారణాలను - మిగతా 4లో



# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

9వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు

తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి

**తిరుమలాయపాలెం, మే 12, ప్రజా జ్యోతి :** నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మిగతా 3లో

## ప్రజల ఆహ్లాదమే ప్రధాన ధ్యేయం : ఎంపీ, ఎమ్మెల్యే

### రూ 75 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**సత్తుపల్లి, మే 12 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల నీలాద్రి అర్బన్ పార్కులో రూ ..75 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీరామ సహాయం రఘురామరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం పనులను ప్రారంభించారు. పార్క్ కు వచ్చేవాళ్లు ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోటి బోటింగ్,లైబ్రరీ,ఆర్ఓ ప్లాంట్, ఎన్ ఐ ఎఫ్ మిషన్, లింక్ ఫెన్సింగ్, యోగ షెడ్ పూర్తి అయిన వాటిని వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదకరంగా ఉండేందుకు పట్టణ నడిబొడ్డున ఉన్న పార్కులో అన్ని సౌకర్యాలు ఉండేందుకు వీటిని ఏర్పాటు చేశామని అన్నారు. మంచినీటికి ఇబ్బంది లేకుండా,యోగా చేసుకునేందుకు -మిగతా 2లో



## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

3 లో



# 18 మసీదుల అభివృద్ధి కోసం చెక్కుల పంపిణీ

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మసీదుల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి నివాసంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గల 18 మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ఒక్కో మస్జిద్ కు లక్ష చొప్పున 18 లక్షల రూపాయల చెక్కులను మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పంపిణీ చేశారు. రంజాన్ నెలలో మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నిధులు ఇచ్చినట్లు, పాలేరు నియోజకవర్గంలోని మిగతా మండలాల మసీదులకు త్వరలో నిధులు అందజేయనున్నట్లు మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను మసీదుల అభివృద్ధి, మరమ్మత్తులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పనికి సంబంధించి బిల్లులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మైనార్టీ కార్యాలయ సిబ్బంది మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సైదులు, మసీదుల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# రసవత్తరంగా మండల సమాఖ్య ఎన్నికలు...!

### అధ్యక్షురాలుగా సంధ్య... కార్యదర్శిగా కరుణ

**నేలకొండపల్లి, మే 12 ప్రజా జ్యోతి :** మధర్ థెరిస్సా మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక రసవత్తరంగా మారింది. డీపీఎం రాజారావు సమక్షంలో మండల సమాఖ్య ఎన్నికలు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. మొత్తం 15 మంది కార్యవర్గసభ్యులు ఉన్నారు. వీరిలో అధ్యక్ష పదవి కి మొత్తం ఏడుగురు బరిలో నిలిచారు. వీరిలో పైనంపల్లి కి చెందిన కుక్కల సంధ్య ఐదు ఓట్లతో విజయం సాధించారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి పదవి కి నలుగురు పోటీ చేశారు. బుద్దారం కు చెందిన కె.కరుణ ఆరు ఓట్లతో విజయం సాధించారు. కోశాధికారి పదవి కి పోటీ తీవ్రంగా ఉంది. వీరిలో కొడిరెక్క కవిత 6 ఓట్లతో గెలుపొందారు. ఉపాధ్యాక్షురాలుగా విజయ, ఉప కార్యదర్శి గా పుసులూరి శారద లు ఎన్నికైయ్యారు. అనంతరం నూతన కమిటి ని సమాఖ్య ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారాలీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి మాట్లాడారు... మత్తు పదార్ధాలు, డ్రగ్స్ నివారణ కు సమాఖ్య కృషి



చేయాలని సూచించారు. విక్రయాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో ఆందోళన చేయాలని సూచించారు. యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఆర్.శ్రీనివాసరావు, సీసీ పెద్దపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మరో చారిత్రక ఆధారం లభ్యం..!

**నేలకొండపల్లి, మే 12 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి చారిత్రక ఆధారాలకు పెట్టింది పేరు గా నిలుస్తుంది. ఇప్పటికే అనేక చారిత్రక ఆధారాలకు అలవాలైన నేలకొండపల్లి తవ్వే కొద్ది అనవాళ్లు...లభ్యమవుతున్నాయి. స్థానిక బౌద్ధసూస్థం సమీపంలోని ఓ రైతు పొలంలో భూమి లోపటికి కూరకపోయిన నలు పలకల రాతి స్థంభం ఒకటి సోమవారం తెలంగాణ చరిత్ర బృందం కో-కన్వీనర్ కట్టా శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్ లు పరిశీలన లో వెలుగులోకి వచ్చింది. భూమి పైన రెండు అడుగుల ఎత్తు... అడుగున్నర వెడల్పు ఎనిమిది అంగుళాల మందం ఉన్న ఒక రాతి ఫలకం పైన శాసనాలలో కనిపించే చిహ్నాలు కనిపిస్తున్నాయి. కాకతీయుల కాలంలో శైవానికి సంబంధించిన, డమురక చిహ్నం, త్రిశూల చిహ్నం తోపాటు సూర్యచంద్రుల చిహ్నాలు ఉన్నాయి. ఆచంద్రార్కం నిలబడి ఉండాలి అనే ఉద్దేశ్యంతో సూర్యచంద్రులను చెక్కేవారు. అటువంటి చిహ్నాలతో ఈ శిలాఫలకం లోని ముఖ పలకం ఉండటంతో ఈ రాతిబండ ను భూమిలో నుంచి బయటకు తీసి పరిశీలించినట్లుయితే ప్రాచీన కాలపు శాసనలేమైనా దొరికే అవకాశం ఉండోచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పొలాలలో వరి కోతలు పూర్తి అయిన ప్రోక్లెయిన్ వెళ్లటానికి లి అనుకూలంగా వున్న పరిస్థితులలో దీనిని పెకిలించి లోపట శాసనం వంటిది వున్నదా లేదా..అనే విషయాలను పరిశీలించగలిగే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ కాలాలకు చెందిన అనేక శాసనాలు నేలకొండపల్లి లో దొరికి ఉన్న నేపధ్యంలో మరో కొత్త శాసనం దొరకటం...చరిత్రలో కొత్త కోణాలు వెలుగు లోకి రావటానికి అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# లక్ష్మీ తాయారమ్మకు నివాళులర్పించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లిద, మే 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు వారి మాతృమూర్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ బేతుపల్లి వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాదరావు ,దేశి రెడ్డి సత్యనారాయణ,గాదే చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, మే 12 ప్రజా జ్యోతి :** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థిక సహాయం ను అందించారు. మండలంలో వివిధ గ్రామాలలో మొత్తం 13 మంది ఇటీవల మృతి చెందారు. ఒక్కోక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, భద్రయ్య, మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, పెంటమళ్ల పుల్లమ్మ, యం.వెంకన్న, బచ్చులకూరి నాగరాజు, వేగినాటి లక్ష్మినర్సయ్య, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని శ్రీదేవి, పుష్పావతి, ఆనం వెంకటరెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆహ్లాదమే ప్రధాన ధ్యేయం ఎంపీ, ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి..)



అనుకూలంగా ఉండాలని షెడ్ ను, బోటింగ్ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు వీటిని ఉపయోగించుకొని ఆహ్లాదంగా ఉండాలని కోరినారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన బ్యాటరీ వెహికల్ సహాయంతో అర్బన్ పార్క్ మొత్తం వారు కలియతిరిగి పార్క్ లో ఉన్న దుప్పులను, జింకలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ ఎస్ భీమా నాయక్,సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎస్ ఎఫ్ ఎస్ మంజుల,ఖమ్మం,సత్తుపల్లి అటవీ అధికారులు, ప్రభుత్వ అధికారులు,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి సింగరేణి పిఓలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,తోట సుశీల రాణి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఓల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలి

**విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి డివిజన్, పెనుబల్లి సబ్ డివిజన్, కల్లూరు మండలంలోని పెద కోరుకొండి సెక్షన్ మరియు సబ్ స్టేషన్ పరిధిలో గల 5ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ బదులు గా 8ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి పాల్గొని సిబ్బందికి పలు సూచనలు మరియు సలహాలను ఇచ్చారు అదే విధంగా ఈ వేసవి కాలంలో ఎక్కడ కూడా లో వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఎం ఆర్ టి బద్రుపవర్ , సత్తుపల్లి డి ఈ రాములు, పెనుబల్లి ఏడిఈ సతీష్ , ఎస్ పి ఎం ఏ డి ఈ రాందాస్,ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణ, నాగలక్ష్మి దంపతులను ఆశీర్వదించిన కూరాకుల



**తల్లాడ, మేవ్ 12 ( ప్రజాజ్యోతి న్యూస్) :** తల్లాడ మండల కేంద్రంలో వాకదాని రామకృష్ణ నాగలక్ష్మి దంపతులకు వారి నివాసంలో ఏర్పాటు చేసిన 19వ వివాహ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాజీ డిసిసి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో, జిల్లా అధ్యక్షులు కోడి లి%శీ%గయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, యూత్ జిల్లా అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవిందరావు యాదవ్, తెలంగాణ యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగా సత్యనారాయణ యాదవ్ పాల్గొని వాకధాని రామకృష్ణ నాగలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279ఆ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చౌప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు.ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరుపేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లాఅధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్



బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి తిరుమలాయపాలెం ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, పి ఆర్ జె ఈ ప్రఫుల్ల కుమార్, ఏపీవో నరసింహారావు, ఆత్మ కమిటీ పాలేరు నియోజవర్గ కన్వీనర్ చావా శివరామకృష్ణ, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, బెల్లం రమేష్, పోలే పొంగు నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, బెల్లం శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, చింతలపూడి రాము, బెల్లం శ్రీధర్, గద్దల సుధాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, వెన్నం సుధాకర్ రెడ్డి, మిరియాల విక్రమ్ రెడ్డి, పోట్ల కిరణ్, బత్తుల రవికుమార్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్, నీరుడు లాజరస్, లంజపల్లి శ్రీనివాస్, సిమ్లా నాయక్, ఫైయాజ్, తాటికొండ కిరణ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం అభివృద్ధిపై ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణం

**వచ్చే జయంతిని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించేలా కృషి**

**లక్షల మందితో నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం వద్ద సభ నిర్వహిస్తాం**

**సమతా సైనిక్ తల్ దక్షిణ భారతదేశ అధ్యక్షుడు రేజర్ల రాజేష్**

**నేలకొండపల్లి, మే 12 ప్రజా జ్యోతి :** దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి పై ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమని సమతా సైనిక్ తల్ దక్షిణ భారతదేశ అధ్యక్షుడు రేజర్ల రాజేష్ పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద సోమవారం బుద్ధుని జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బౌద్ధక్షేత్రం పట్ల పాలకులు నిర్లక్ష్యం వీడాలని సూచించారు. గత ప్రభుత్వం సాగర్ లో అభివృద్ధి చేసినట్టే....నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాది జయంతి ఉత్సవాలను లక్షలాది మందితో స్థానిక. బౌద్ధక్షేత్రం వద్ద ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ఆ ఉత్సవాలకు సీఎం రేవంత్రెడ్డి ని అహ్వానిస్తామని అన్నారు. ఇప్పటికైనా టూరిజం మరియు ప్రభుత్వ అధికారులు బౌద్ధక్షేత్రం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేపట్టాలని సూచించారు. కనీస వసతులు కూడ



కల్పించటం లో విఫలమవుతున్నారని అన్నారు. బుద్ధుని మార్గం ను భవిష్యత్ తరాల వారికి అందించే మహత్కార్యాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాల నిర్మూలన వ్యవస్థాపకులు బైరి నరేష్. ఉత్సవ కమిటి ప్రతినిధులు పగిడికత్తుల ఈదయ్య. పెద్దపాక వెంకటి. రాజేశ్వరరావు, రవి, సంపత్, బాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**హాల్ హాజీ మదర్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**

**తిరుమలాయపాలెం, మే 12, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా సిఎండి ఎండి సయ్యద్ ఇమామ్ సాహెబ్ 50వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలాయపాలెం ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ హాస్పటల్ నందు సోమవారం పేదలకు, రోగులకు పండ్లు పంపిణీ చేసిన హాల్ హాజీ మదర్సా ట్రస్ట్ సభ్యులు. తిరుమలాయపాలెం లోని 30 పడకల ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆస్పటల్ నందు డాక్టర్ కృపా ఉషశ్రీ, హాస్పటల్ సిబ్బందితో సయ్యద్ ఇమాం సాహెబ్ ఆధ్వర్యంలో పేషెంట్లకు పండ్లు పాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సయ్యద్ హిమాం పుట్టినరోజు పురస్కరించుకొని పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇమామ్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ సైదా, సయ్యద్ చిన్న సైదా, సయ్యద్ జాఫర్, సయ్యద్ అజీమ్, సయ్యద్ అజీజ్, అఖిల్, బానోత్ రామ్ లాల్, మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సైదా, పలువురు గ్రామస్తులు, వైద్య విధాన పరిషత్ లోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాల ముద్దు

## పిండిప్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బడిబాట కార్యక్రమం

**తిరుమలయపాలెం, మే 12, ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాశాఖ బడిబాట కార్యక్రమం పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది సోమవారం పిండిప్రోలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల మీద అవేర్నెస్ కల్పించి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులను ఒప్పించే విధంగా అవగాహన కల్పించి వినూత్నప్రచారం ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళిక తోటి ప్రభుత్వ పాఠశాలలలో విద్య రంగంలో మెరుగైన ఫలితాలను సాధించుటలో ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు అన్నీ కూడా ముందుగా నిలిచినాయి. అదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలల నందు అధిక సంఖ్యలో పిల్లలను చేర్పించే విధంగా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామాలలో ప్రజలకు చైతన్యవంతం తీసుకురావాలని ప్రభుత్వ పాఠశాలల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం విద్యాశాఖ సూచించడంతో పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో వీధులలో సంచరిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే చేర్పించాలని ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలో చిన్న పెద్ద అందరు కూడా మద్దతు పలకాలని మీ పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని వీధి వీధినా కుటుంబాలను కలిసి వారిని ప్రభుత్వ పాఠశాలల యొక్క విధివిధానాలు ప్రభుత్వ పాఠశాలల యొక్క బోధన విషయాలు ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పిస్తే పిల్లలకు కలిగే సౌకర్యాలు గురించి వివరిస్తూ, మీ పిల్లలని మా బడికి పంపించండి మీ పిల్లలకు చదివించే బాధ్యత మాది అని భరోసాని కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపినారు. ఇదే



తరహాలో ప్రతి గ్రామంలోనూ బడి పాట కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా ప్రతి గ్రామంలోనూ నిర్వహించాలని తెలియజేసినారు ఈ సంవత్సరం 2024, 2025 సంవత్సరంలో పదవ తరగతిలో పిండిప్రోలు పాఠశాల యందు మండలంలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఉన్నారని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, ఉచిత పుస్తకాలు, ఉచిత భోజనం, ఉచిత విద్య ప్రభుత్వం కల్పిస్తుందని, అదే ప్రైవేటు పాఠశాలల్లో నైతే బుక్స్ కొనుక్కోవాలి, డ్రెస్ కోడ్ బట్టలు కొనుక్కోవాలి, చివరికి భోజనం కూడా మనమే తీసుకువెళ్లాలి వీటన్నిటికీ కలిపితే సంవత్సరములో 30 వేల రూపాయలు ఫీజులు చెల్లించవలసి ఉంటుందని మీరు మా ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపినట్లయితే మెరుగైన విద్యతోపాటు ఈ 30 వేల రూపాయలు మీకు మిగులుతాయని తల్లిదండ్రులకు సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎం బి ఎన్ జ్యోతి, ఉపాధ్యాయురాలు తులసి, సిఆర్పి పప్పుల స్పందన, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

## కలెక్టరు వినతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రి గోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆ సంస్థ బాధితులకు -న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అగ్రి గోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ అగ్రి గోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని -నమ్మించి డిపాజిట్ల సేకరణ పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు రూ.5వేల కోట్లు వసూలు చేశారని ఆ డబ్బుతో స్థలాలు, భూములు కొనుగోలు చేయడంతో పాటు రిసార్ట్స్ నిర్మించారని బాబు తెలిపారు. 2015లో -డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రి గోల్డ్ యాజమాన్యం చేతులు ఎత్తేసిందని బాధితుల ఆందోళనతో యాజమాన్యాన్ని అరెస్టు చేసి గత ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని ఆయన ఆరోపించారు. ప్రజలు కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ము అగ్రి గోల్డ్ డిపాజిట్ చేసి తీవ్రంగా నష్టపోయారని తెలంగాణలో అగ్రి గోల్డ్ సంస్థకు వెయ్యి కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. గతంలో ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం -సమర్పించిన సందర్భంలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా అది నెరవేరలేదన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, బాధితులు రాయల -నాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వర్లు, మైలవరపు లక్ష్మి, ఎన్. హైమావతి, జి. అరుణ, బాగం వెంకయ్య, ప్రకాష్, పిఎస్ఎన్ రాజు, -ఎస్ కె సోందు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కోదండరాంను సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్, స్వరూప, ధనలక్ష్మి, అనంతలక్ష్మి, పద్మలు కలిసి సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు, పింఛలను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్ రావు, తదితరుల పాల్గొన్నారు.



# మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి



**తిరుమలాయపాలెం, మే 12, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, సెంట్రల్ లైటింగ్ పెట్టాలని, ఐటిఐ కాలేజ్ ఏర్పాటు చేయాలని, ఎంపీడీవో ఆఫీస్ ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, తిరుమలయపాలెం మండల కేంద్రంలో పట్టాలు ఇచ్చిన ఇంటి స్థలాలను చూపించాలని, మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య పెంచాలని కోరుతూ సోమవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సిపిఎం బృందం. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఇప్పటికి పది సార్లు పైగా విజ్ఞప్తి చేసిన స్పందించడం లేదని ఇప్పటికైనా ఈ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన నిర్మించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దాసరి మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, ఆరంపుల నాగయ్య, వెంకటేష్, వంశి, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తుల ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలని అన్నారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నేలకొండపల్లి మండలంలో 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1726 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 1179 స్క్రూటిని చేశామని, వారం 10 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1498 దరఖాస్తులలో 581 దరఖాస్తులు పరిశీలించి 146 ఆమోదించి, 435 తిరస్కరించామని అన్నారు. తిరస్కరించిన ప్రతి దరఖాస్తుకు సరైన కారణం ఉందని అన్నారు. 172 దరఖాస్తులకు డాక్యుమెంట్లు లేని కారణంగా, పొజిషన్ లేకుండా భూమి లేకుండా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన భూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులు వంటి కారణాలతో తిరస్కరణ జరిగిందని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. వేరియేషన్ ఉన్న 315 సర్వే నెంబర్ల పరిశీలన తర్వాత 112 సర్వే నెంబర్ల సమస్యలను డెస్క్ వర్క్ తో పరిష్కరించామని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయి సర్వే అవసరం ఉందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో సర్వే పూర్తి చేసి భూ సమస్యలు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టామని, 94 అసైన్మెంట్ దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు పొజిషన్ చెకింగ్, ఆర్.ఎస్.ఆర్. సమస్యలకు సర్వే చేయాల్సి ఉందని, వీటిని 10 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహా రావు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపా నియోజకవర్గ కన్వీనర్ గా డాక్టర్ కట్టా శివాజీ ఏకగ్రీవం

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, మే 12 (ప్రజా జ్యోతి) :** ఐ ఎం ఏ అసోసియేషన్ అధ్యక్షులు, సత్యవతి కంటి హాస్పిటల్ అధినేత డాక్టర్ కట్టా శివాజీని గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ గా ఆయనను సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు, తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, జిల్లా గోపా ముఖ్య సలహాదారుడు గుడిద శ్రీనివాస్, ఆయనను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘానికి అనేకమైన సేవలు అందించి, భవిష్యత్తులో ఇంకా ముందు ముందు గొప్ప గొప్ప పదవులు రావాలని, సమాజంలో గొప్ప పేరు తెచ్చుకోవాలని ఆయనను అభినందించారు. అనంతరం ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షులు, గోపా కన్వీనర్ మాట్లాడుతూ గౌడ సంఘం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని, గౌడ సంఘస్తులకు అండగా ఉంటూ,వారికి సమాజంలో అభివృద్ధికి దోహదపడే విధంగా సహకరిస్తానని అన్నారు. అభినందించిన వారిలో గోపా సీనియర్ నాయకులు పోతగాని వెంకన్న, యాదగిరి కోశాధికారి, డాక్టర్ కట్టా సుహాస్ లు పాల్గొన్నారు.

# నగరంలో అక్రమ ఫైనాన్స్, ఆనాధికార చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో పోలీసులు సోదాలు

## వ్యాపారుల నుండి 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు స్వాధీనం

## అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు

## ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్,గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రవేటు చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్,గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 11 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు.లక్షల విలువ చేసే 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.

# ఫార్మసి ఆఫీసర్లకు ఓరియంటేషన్ కమ్ ట్రైనింగ్ కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, పి. పి. యూనిట్స్, ఏరియా హాస్పటల్స్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా సెంట్రల్ స్టోర్స్ ఫార్మసి ఆఫీసర్లకు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫస్ట్ ఫ్లోర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఒకరోజు రీ ఓరియంటేషన్ కం శిక్షణ కార్యక్రమం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయం తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఫార్మసీ ఆఫీసర్లు ఆన్లైన్ ఎఫ్.పి-ఎల్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులలో వాడుతున్న కమోడిటీస్ - ఐ.యు.డి.లు, ఓరల్ పిల్స్ (నోటి మాత్రలు), కండోమ్‌లు మరియు అంతరా ఇంజెక్షన్ల స్టాక్ తప్పని సరిగా చూపెట్టాలి. అవసరం మేరకు స్టాక్ ను అందుబాటులో ఉంచాలి. స్టాక్ స్వీకరించి లబ్ధి దారులకు అవగాహన కల్పించి ఉపయోగించాలని ఈ విషయంలో అర్హులైన దంపతులకు ఫ్యామిలీ ప్లానింగ్ తాత్కాలిక పద్ధతులపై అవగాహన కల్పించి వారి సుఖమయ జీవుతానికి సరైన సేవలు ఉచితంగా అందించి వారి ఆరోగ్యంతో పాటు వారి పిల్లల ఆరోగ్యాన్ని కూడా రక్షిస్తూ పిల్లకు పిల్లకు మధ్య ఎడం పాటించేలా చేసి మంచి ఫలితాలను రాబట్టాలని తెలిపారు. వీటితో పాటు అన్ని సంబంధిత రికార్డులు మరియు రిజిస్టర్‌లను ఖచ్చితంగా నిర్వహించాలని, ఆన్లైన్ ఎఫ్. పి ఎల్.ఎం.ఐ.ఎస్ (%ఖీ-నావీ×నా% పోర్టల్‌లోని డేటాతో ధృవీకరించబడేలా సరిచూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు .కార్యక్రమంలో స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్, డెమో సుబ్రహ్మణ్యం, ఫార్మసి సీనియర్ ఆఫీసర్, ఫార్మసి ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం సుబ్లెడ్ గ్రామాన్ని మండల కేంద్రం గా ప్రకటించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన సుబ్లేడు మండల సాధన సమితి అఖిలపక్ష నాయకులు



**తిరుమలయపాలెం, మే 12, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల ప్రజల సౌకర్యార్థం సుబ్లెడ్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన సుబ్లేడు మండల సాధన సమితి అఖిలపక్ష నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు గా 20 గ్రామపంచాయతీల తీర్మానాన్ని తీసుకొని ఎమ్మార్వో ద్వారా ఆర్డీవోకు, ఆర్డిఓ ద్వారా కలెక్టర్ కి, కలెక్టర్ ద్వారా చీఫ్ సెక్రటరీ హైదరాబాదుకు మండల సాధన సమితి ఫైలు వెళ్లిందని నియోజకవర్గ ఎమ్మెల్యే చెబితే వెంటనే మండలం అవుతుందని హైదరాబాదులో ఉన్నతాధికారులు చెప్పటం ద్వారా ఈరోజు మంత్రి ని కలిసి గత మూడు సంవత్సరాలుగా జరిగిన విషయాలను మండల సాధన సమితి నాయకులు మంత్రి కి వివరించటం జరిగింది. సుబ్లేడ్ గ్రామము నైజాం పాలనలో రెవెన్యూ పిరకగా ఉండేదని, చుట్టూ ఉన్న 66 ఊర్లకు పరిపాలన కేంద్రంగా ఉండేదని, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సుబ్లేడు హాస్పిటల్ నందు వైద్య సేవలు అందించిన చరిత్ర ఉందని, నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకంగా నిర్భయంగా హిమ్రోజ పత్రిక ను స్థాపించి నిజాము అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసిన సోయాబుల్లాఖాను పుట్టిన గడ్డ అని, నిజాం గుండాలు సోయాబుల్లాఖాను రెండు చేతులు నరికిన గాని కత్తి కన్నా కలం గొప్పదని ప్రపంచానికి చాటి చెప్పిన వీరుడు పుట్టిన ఊరు అని మండలానికి కావలసిన అన్ని వనరులు గ్రామంలో ప్రస్తుతానికి ఉన్నాయని, తిరుమలాయపాలెం కంటే ముందు మండలం గా కావలసిన సుబ్లేడును విస్మరించారని, ఇప్పటికైనా తమరు సౌరవ చూపి ప్రజల యొక్క పరిపాలన సౌకర్యార్థం కోసం తిరుమలాయపాలెం మండలాన్ని రెండుగా విభజించి సుబ్లేడును మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితి నాయకులు మంత్రి కి వివరించారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి రాష్ట్రంలో కొన్ని గ్రామాలను మండలాలుగా ప్రకటించాల్సి ఉంది వాటితో పాటు మీ సుబ్లేడ్ గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటించడం జరుగుతుందని అప్పటివరకు కొంచెం వేచి ఉండాలని మంత్రి ని కలిసిన సందర్భంలో చెప్పడం జరిగింది. ఇందుకు మండల సాధన సమితి నాయకులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుబ్లేడ్ మండల సాధన సమితి నాయకులు భూక్య వీరన్న, మాజీ సర్పంచి వశపంగు వీరన్న, గండమల్ల సుందర్రావు, కూరపాటి విజయకుమార్, మెట్టు ఆంజనేయులు, పోలే పొంగు బాలరాజు, టైలర్ వెంకటేశ్వర్లు, గుంజ ఎలమంద, గంధసిరి నారాయణ, దామల సుధాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా చెన్ను కొండయ్య వివాహ వార్షికోత్సవం

**ప్రజా జ్యోతీ, ప్రతినిది :** జయ విలాసినీ సీనియర్ డైరెక్టర్, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలపిస్తూ, తన జీవితాన్ని మార్గదర్శిగా చూపుతూ వ్యాపారంలో మెలకువలు నేర్పుతూ అందరి మన్ననలు పొందుతున్న చెన్ను కొండయ్య యాదవ్ వివాహ వార్షకోత్సవాన్నీ జేవీడీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీడీ సిఎండీ రాంబాబు, పార్టనర్ సైదులు గౌడ్ మాట్లాడుతూ.. కొండయ్య తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. అనంతరం కొండైయ్య దంపతులు కెక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జేవీడీ డైరెక్టర్లు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వార్కోత్సవం సంధర్భంగా గాయకుడు కాంపల్లి బాలు అప్పటికప్పుడే కొండయ్య పై పాట రాసి పాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చల్లా నరేష్, ఊదుగు రమేష్, డైరెక్టర్లు అంబాల వెంకటేశ్వర్లు, మర్కం లింగయ్య, లిక్కి కృష్ణారావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు, అమీద్, బాబురావు, ఊర్మిళ, సాంబయ్య, పాపారావు, భాస్కర్, కరుణాకర్, వంశీ, ఉమ, శ్రీలక్ష్మి, రేష్మ, ఝాన్సి, అనితా, రమణ, పాషా, ఫరీద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

